పత్రికా ప్రకటన తేదీ:10.10.2018.

టీ హబ్ అద్భుత ఆవిష్కరణలకు కేంద్రమని బంగ్లాదేశ్ జర్నలిస్టుల బృందం ప్రశంసించింది.

బుధవారం నాడు బంగ్లాదేశ్ జర్నలిస్టుల బృందం హైదరాబాద్ లో పలు ప్రాంతాలను సందర్శించింది. ఈ సందర్శనలో భాగంగా జర్నలిస్టుల బృందానికి టీ హబ్ అధికారులు స్వాగతం పలికారు. టీ హబ్ అధికారులు మాట్లాడుతూ, ప్రతి సామాన్య పౌరుడి సమస్యను తీర్చేందుకు ఇంటర్నెట్ నే సాధనంగా మార్చాలనే ఉదేశ్యంతోనే టీ హబ్ ను ఏర్పాటు చేసిందని తెలిపారు. టీ హబ్ తో ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ ప్రత్యేక స్థానాన్ని పొందిందని , అంకుర పరిశ్రమలకు ఇంక్యుబేటర్ గా టీ హబ్ అగ్రస్థానంలో దూసుకెళుతున్నదని తెలిపారు. ఇక్కడ జరుగుతున్న ఆవిష్కరణలు గొప్ప మలుపునకు శ్రీకారం చుడుతాయని ఆకాంక్షించారు. ఐటీలోని నూతన ఆవిష్కరణలైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ సహా పలు నూతన పోకడలపై జర్నలిస్టుల బృందానికి సమగ్రంగా వివరించారు. గొప్ప ఆవిష్కరణలకు వేదికగా టీ హబ్ నిలిచిందని బృందం ప్రశంసించింది.

అంతకు ముందు జూబ్లీహిల్స్ లో గల అపోలో ఆసుపత్రిలో క్యాన్సర్, ఐసీయూ విభాగాలను సందర్శించారు. అపోలో వైద్యులు అందుతున్న ఆరోగ్య సేవలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

అనంతరం ఇన్ఫోసిస్, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ క్యాంపస్, గోల్కొండ ను సందర్శించారు.

జర్నలిస్టుల బృందం వెంట విదేశీ వ్యవహారాల అండర్ సెక్రటరీ అహ్మద్ ఈ కార్యక్రమాలను సమన్వయ పరిచారు.

...